News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :278 | ఖమ్మం | బుధవారం నవంబర్ 19, 2025 | CK NEWS | పేజీలు : 08


Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# హిడ్మా ఎన్ కౌంటర్

## ఆయన భార్య రాజక్క సహా మరో ఐదుగురు కూడా..

- ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోయిస్టుల మృతి
- మారేడుమిల్లి అడవుల్లో తుపాకుల మోత
- పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా తారసపడ్డ హిడ్మా బృందం
- ఘటనా స్థలం నుంచి పారిపోయిన మరో 19 మంది మావోయిస్టులు
- వారి కోసం ముమ్మరంగా గాలిస్తున్న భద్రతా బలగాలు
- మృతులంతా ఛత్తీస్‌గఢ్ వాసులే
- అక్కడ నిర్బంధం పెరగటంతో ఏపీ వైపు రాక
- వారి కదలికలపై నిఘా పెట్టిన ఏపీ పోలీసులు



మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ పార్టీ అగ్రనేత, గెరిల్లా ఆపరేషన్లలో ఆరితేరిన కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, మోస్ట్‌వాంటెడ్ మద్వి హిడ్మా (51) భద్రత బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో హతమయ్యారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు మడకం రాజే, పీఎల్‌జీప ఒకటో నంబర్ కంపెనీలోని వివిధ ప్లటూన్‌లకు కమాండర్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న లక్మల్ ఎలియాస్ చైతు, కమ్లూ ఎలియాస్ కమలేష్, మల్లా ఎలియాస్ మల్లాలు,

వివరాలు 2లో..

## నేడు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన



- పుట్టపర్తి, కోయంబత్తూరులో ప్రధాని మోదీ పర్యటన
- పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల కార్యక్రమం
- కోయంబత్తూరులో పీఎం-కిసాన్ 21వ విడత నిధుల విడుదల
- 9 కోట్ల మంది రైతులకు రూ. 18,000 కోట్లకు పైగా ప్రయోజనం

వివరాలు 2లో..

## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది



- షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో జైశంకర్ సందేశం
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించకూడదన్న జైశంకర్
- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించకూడదన్న జైశంకర్

వివరాలు 2లో..

## ప్రత్యేక శ్రద్ధతోనే పట్టణ ప్రగతి

- సీఎంలు మారినా రాష్ట్ర అభివృద్ధి విధానంలో ఎలాంటి మార్పులూ లేవు
- అందుకే తెలంగాణ పెట్టుబడిదారులకు స్వర్గధామం
- మాకు న్యూయార్క్.. టోక్యోలతోనే పోటీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే కేంద్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పక్క రాష్ట్రాలతో తమకు స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తాము వాటితో పోటీ పడటంలేదని, తమ పోటీ న్యూయార్క్, టోక్యో, సింగపూర్, దుబాయ్‌లతోనే అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రులు మారినా విధానాలు మాత్రం ఎప్పుడూ మారలేదని, అందుకే తెలంగాణ పెట్టుబడిదారులకు స్వర్గధామంగా మారిందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో పట్టణాభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని 'వికసిత్ భారత్' లక్ష్యం నెరవేర్చడంలో తాము భాగస్వాములమవుతామని, ఇందుకోసం రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరించాలన్నారు. "వందేళ్ల స్వాతంత్ర్య

వివరాలు 2లో..

## గ్రూప్-2 సెలెక్షన్ లిస్ట్ రద్దు చేసిన తెలంగాణ హైకోర్టు

- టీజీపీఎస్సీ పరిధి దాటి వ్యవహరించిందన్న ధర్మాసనం
- వైట్నర్, దిద్దుబాట్లు ఉన్న జవాబు పత్రాలపై తీవ్ర అసహనం
- 8 వారాల్లో పునర్ మూల్యాంకనం చేసి కొత్త జాబితా ప్రకటించాలని ఆదేశం




తెలంగాణలో గతంలో నిర్వహించిన గ్రూప్-2 నియామకాల ప్రక్రియపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2015-16 నోటిఫికేషన్‌కు సంబంధించి ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) తమ ఆదేశాలను ఉల్లంఘించి, పరిధి దాటి వ్యవహరించిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం జవాబు పత్రాల్లో వైట్నర్ వాడకం, దిద్దుబాట్లపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ట్యాంపరింగ్ జరిగినట్లు స్పష్టంగా తెలుస్తున్నా, అలాంటి జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. సాంకేతిక కమిటీ సూచనల మేరకు పునర్‌మూల్యాంకనం చేపట్టాలని ఆదేశించింది. ఈ మొత్తం ప్రక్రియను 8 వారాల్లో పూర్తిచేసి, కొత్తగా అర్హుల జాబితాను ప్రకటించాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. టీజీపీఎస్సీ 2015లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేయగా, 2016 నవంబర్‌లో రాతపరీక్షలు నిర్వహించింది. అనంతరం 2019లో నియామకాలు చేపట్టింది. అయితే, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం కోర్టు ఈ తీర్పును వెలువరించింది. ఈ తీర్పుతో అప్పటి నుంచి ఉద్యోగాల్లో ఉన్నవారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

## ట్రబుల్ షూటర్ కు విషమ పరీక్ష..

### హరీశ్ జిల్లాల బాట జూబ్లీహిల్స్ ఎఫెక్టేనా.?



- గతంలో ఉమ్మడి మెదక్ కే పరిమితం
- వరంగల్, మహబూబాబాద్ జిల్లాల పర్యటనలో మాజీమంత్రి
- జూబ్లీహిల్స్ ఓటమి తర్వాత కేడర్లో జోష్ నింపేందుకే.. బీఆర్ఎస్ వర్గాల్లో హాట్ టాపిక్


జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమితో గులాబీ పార్టీ డీలా పడిపోయింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు జిల్లాల బాట పట్టారు. ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీశ్ రావు జూబ్లీహిల్స్ బైపోల్ ఓటమి తర్వాత నైరా శ్యంలోకి వెళ్లిన కార్యకర్తల్లో ఉత్సాహం

వివరాలు 2లో..

## బీఆర్ఎస్‌తో ఎలాంటి సంబంధం లేదు

- బీఆర్ఎస్ ఓటమి, కొత్త పార్టీ ఏర్పాటుపై కవిత కీలక వ్యాఖ్యలు
- కుట్ర చేసి తనను పార్టీ నుంచి బయటకు పంపారని ఆరోపణ
- ప్రస్తుతానికి కొత్త పార్టీ ఆలోచన లేదని వెల్లడి
- తుమ్మల వంటి నేతను వదులుకోవడం వల్లే బీఆర్ఎస్ అధికారానికి దూరమైందని విశ్లేషణ
- భవిష్యత్తులో తామే బాధ్యతాయుత ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని ప్రకటన

వివరాలు 2లో..



## మీకు మరో 4 నెలలే టైమ్.. తుపాకులు వదిలి బయటకు రండి



### మావోయిస్టులకు కేంద్రమంత్రి బండి పిలుపు

మావోయిస్ట్ అగ్రనేత హిడ్మా ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళ వారం (నవంబర్ 18) వేములవాడలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. హిడ్మా మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు అయినప్పటికీ ఏరి పారేశామని.. ఇప్పుడు

వివరాలు 2లో..

## విజయవాడలో మావోయిస్టుల కలకలం - ఎపిలో 31మంది అరెస్ట్

- విజయవాడ, కాకినాడలో 31 మంది మావోయిస్టుల అరెస్ట్
- ఆటోనగర్‌లో కూలీల వేషంలో తలదాచుకున్న నక్సల్స్
- ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అగ్రనేతలు కూడా అరెస్ట్ అయిన వారిలో ఉన్నట్టు సమాచారం
- ఏఓబీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం
- పక్కా సమాచారంతోనే అరెస్టులు చేసినట్లు వెల్లడించిన ఇంటెలిజెన్స్ చీఫ్

విజయవాడ, నవంబర్ 18: మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ విజయవాడలో మావోయిస్టుల కలకలం రేగింది. కానూరు కొత్త ఆటోనగర్ లో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాలు, జిల్లా పోలీసుల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఆటోనగర్‌లో ఒక భవనాన్ని మావోయిస్టులు షెల్టర్ జోన్ గా

వివరాలు 2లో..



# హిడ్మా ఎన్ కౌంటర్

దేవేలు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా హిడ్మా రక్షణ దళంలో కీలక సభ్యులు. వీరంతా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాకు చెందినవారే. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లికి 5 కిలోమీటర్ల దూరంలోని నెల్లూరు గ్రామ అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం 6.30–7 గంటల మధ్య ఈ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతిచెందగా మరో 19 మంది తప్పించుకున్నారు. వీరి కోసం భద్రత బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నిఘా విభాగాధిపతి మహేష్‌చంద్ర లడ్డా, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌లు మంగళవారం ఉదయం రంపచోడవరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.

**తలదాచుకునేందుకు వచ్చి.. భద్రతా బలగాలకు చిక్కి**

ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు ముమ్మరంగా ఆపరేషన్లు చేస్తుండటం, అన్నివైపుల నుంచి నిర్బంధం పెరగటంతో.. హిడ్మా, అతని బృందం షెల్టర్ జోన్ కోసం గత కొద్ది రోజులుగా ఛత్తీస్‌గఢ్–ఒడిశా–ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో తిరుగుతున్నట్లు నిఘావర్గాలు గుర్తించాయి. మారేడుమిల్లి సమీపంలోని నెల్లూరు అటవీ ప్రాంతంలో ఈ బృందం మాటువేసినట్లు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు సోమవారం రాత్రి నుంచే కూంబింగ్ మొదలుపెట్టాయి. మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో హిడ్మా బృందం భద్రత బలగాలకు తారసపడటంతో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. దాదాపు అరగంటపాటు తుపాకుల మోత మోగింది. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మరో 19 మంది వరకూ పారిపోయారు. మృతుల ఫొటోలను తీసుకున్న భద్రతా బలగాలు.. గతంలో లొంగిపోయిన మావోయిస్టులకు ఆ చిత్రాలను పంపించి వారిని హిడ్మా, అతని భార్యగా గుర్తించారు.

**భారీగా ఆయుధాలు, ఎలక్ట్రికల్ డిటోనేటర్లు స్వాధీనం**

ఘటనా స్థలం నుంచి మావోయిస్టులకు సంబంధించిన ఏకే 47 రైఫిళ్లు–2, పిస్టల్–1, రివాల్వర్–1, సింగిల్ బోర్ వెపన్–1, ఏకే 47 రౌండ్స్– 28, పిస్టల్ రౌండ్స్– 5, ఎలక్ట్రికల్ డిటోనేటర్లు, నాన్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు, ఫ్యూజ్ వైరు, ఎలక్ట్రికల్
వైర్ బండిల్, కిట్ బ్యాగ్‌లు–7 భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. వీటితోపాటు దొరికిన కీలకపత్రాలను పోలీసులు విశ్లేషిస్తున్నారు. ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారి కుటుంబసభ్యులకు సమాచారం చేరవేశారు.

**ఆ 50 మంది కలిసే వచ్చారా?**

రాష్ట్రంలో 50 మందిని మావోయిస్టులను ఆయా జిల్లాల పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. కూలీల ముసుగులో భవనాలను అద్దెకు తీసుకుని ఆయా ప్రాంతాల్లో తలదాచుకుంటున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. అరెస్టయినవారిలో 9 మంది మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ రక్షణదళంలోని సభ్యులు కాగా మిగతా వారంతా సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీ సభ్యులు. వీరంతా హిడ్మా బృందంలో కీలకంగా వ్యవహరించారు. వీరంతా త్వరలో హిడ్మాను కలిసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు భద్రత బలగాలు అనుమానిస్తున్నాయి. ఎవరి ఆదేశాల మేరకు వీరు ఏపీలోకి వచ్చారు? ఇక్కడ వారికి అవసరమైన ఏర్పాట్లు ఎవరు చేశారు? వీరు హిడ్మాను ఎక్కడ కలవాలని ప్రణాళికలు వేశారు? తదితర అంశాలపై నిఘావర్గాలు వారిని ప్రశ్నిస్తున్నాయి.

**దేవే, మల్లా ఎలియాస్ మల్లాలు**
**లక్మల్ ఎలియాస్ చైతు , కమ్లూ ఎలియాస్ కమలేష్**

**మృతి చెందిన మావోయిస్టులు**

1. మడ్వి హిడ్మా– స్వస్థలం పువ్వర్తి గ్రామం, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్
కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, పీఎల్‌జీఏ ఒకటో బెటాలియన్ కమాండెంట్.
2. మడకం రాజే– వీరాపురం గ్రామం, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్
హిడ్మా భార్య. ఎంవోపీవోఎస్ టీమ్ కమాండర్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు.
3. లక్మల్ ఎలియాస్ చైతు– ఎడిసెమెట్ట, ఛత్తీస్‌గఢ్
**మొదటి కంపెనీ మూడో ప్లటూన్ కమాండర్, ఏ, బీ, సీ సెక్షన్లు.**
4. కమ్లు ఎలియాస్ కమలేష్– కమలూరు, బైరంగఢ్, ఛత్తీస్‌గఢ్
**మొదటి కంపెనీ రెండో ప్లటూన్ కమాండర్, ఏ సెక్షన్.**
5. మల్లా ఎలియాస్ మల్లాలు– పామేడు ప్రాంతం, ఛత్తీస్‌గఢ్
**మొదటి కంపెనీ మూడో ప్లటూన్ కమాండర్, బీ సెక్షన్.**
6. దేవే– కిష్టారం ప్రాంతం, ఛత్తీస్‌గఢ్
**హెడ్‌క్వార్టర్స్ కంపెనీ గార్డ్.**

# విజయవాడలో మావోయిస్టుల కలకలం - ఎపిలో 31మంది అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

మార్చుకున్నట్లు సమాచారంతో సోదాలు నిర్వహించారు. మొత్తం 27 మంది మావోయిస్టులు ఇక్కడ ఉన్నట్లు సమాచారం అందింది. భారీగా ఆయుధాలను కూడా డంప్ చేసినట్లు గుర్తించారు. మొత్తం 27 మందిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో అక్టోపస్, గ్రే హౌండ్స్ బలగాలు.. మావోయిస్టు లను అదుపు లోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నట్టు సమాచారం. మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో దొరికిన డెయిరీలో వీరి సమాచారం లభించింది. దాని ఆధారంగానే పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. వీరందరికీ ఓ మహిళ షెల్టర్ ఇస్తున్నట్లు తెలిసింది. వీరందరినీ అదుపు లోకి తీసుకుని రహస్య ప్రదేశానికి తరలించినట్టు సమాచారం. కాగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కూంబింగ్ చేస్తున్న నేపథ్యంలో మావోయిస్టులు అడవులను వదిలి నగరం లోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా మృతి చెందాడు. హిడ్మాతో పాటు మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఈ విషయాన్ని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

# మీకు మరో 4 నెలలే టైమ్.. తుపాకులు వదిలి బయటకు రండి

- మొదటి పేజి తరువాయి

హిడ్మా, ఆయన భార్య సాధించిందేటని ప్రశ్నించారు. మావోయిస్టులతో దేశానికి, రాష్ట్రానికి ఏమైనా లాభం ఉందా.. మైనర్లకు తుపాకులు ఇచ్చి అడవులకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ నక్సల్స్ మాయలో పడి మావోయిస్టులు మోసపోయి ప్రాణాలు కోల్పోవద్దని సూచించారు.

"అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో కుటుంబ సభ్యులతో కలిసి జల్సా చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు కూడగట్టుకుని కార్లలో తిరుగుతున్నారు. వాళ్ల మాటలు నమ్మి అమాయకులు తుపాకీ పట్టుకుని అడవుల్లో తిరుగుతూ తిండీ తిప్పలేక ప్రాణాలు కోల్పోతున్నారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి. చేసేదొకటి. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్సే కారణం. వారి మాటలు నమ్మి మోసపోవద్దు.మంచి ఆలోచనలతో సమాజంలోకి రండి. ప్రజలకు సేవ చేయండి" అని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవడానికి మరో 4 నెలల సమయం మాత్రమే ఉందని, 2026 మార్చినాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. మావోలు లొంగిపోయేంతవరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఎన్కౌంటర్లు కొనసాగుతూనే ఉంటాయని తేల్చి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్?లోని అల్లూరి జిల్లా రంపచోడవరం పరిధిలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో 2025, నవంబర్ 18న జరిగిన భారీ
ఎన్ కౌంటర్?లో మావోయిస్ట్ అగ్రనేత, సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మా హతమయ్యాడు. హిడ్మాతో పాటు ఆయన భార్య రాజే అలియాస్ రాజక్కతో పాటు మరో నలుగురు ఎన్ కౌంటర్?లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీలో శక్తివంతమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్జీఏ) బెటాలియన్ 1కి కమాండర్?గా ఉన్న హిడ్మా మరణం మావోయిస్టు పార్టీకి భారీ ఎదురు దెబ్బ. ఇప్పటికే నంబాల, చలపతి, భాస్కర్ రావు వంటి అగ్రనేతలు ఎన్ కౌంటర్లో హతం కాగా.. తాజాగా హిడ్మా కూడా అసువులు బాయడం మావోయిస్ట్ పార్టీ ఉద్యమానికి తీరని నష్టంగా మారనుంది.

# బీఆర్ఎస్‌తో ఎలాంటి సంబంధం లేదు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీపై, తన రాజకీయ భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో తనకు ఇప్పుడు ఎలాంటి సంబంధం లేదని, కుట్రపూరితంగా తనను, తన కుటుంబాన్ని పార్టీకి దూరం చేశారని ఆరోపించారు. ప్రస్తుతానికి కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేశారని, ఆ పార్టీతో తన బంధం తెగిపోయిందని కవిత తేల్చిచెప్పారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరరావును పార్టీ వదులుకోవడమే బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషించారు. తుమ్మల లాంటి నేతను దూరం చేసుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పని అన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు తనకు, జాగృతి కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కనీస గుర్తింపు కూడా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో అధికార, ప్రతిపక్షాలు రెండూ తమ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యాయని కవిత విమర్శించారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో తామే బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని ప్రకటించారు. సామాజిక తెలంగాణ సాధనే తన ఆశయమని, అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కవిత విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేస్తున్నాం´ని, బీసీల ద్రోహిగా మిగిలిపోతారని ఆరోపించారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని ఎద్దేవా చేశారు. సీతారామ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, పత్తి రైతులకు మద్దతు ధర కల్పి ంచాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలపై బుధవారం హైదరాబాద్‌లో సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత ప్రకటించారు.

## నేడు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించ నున్నారు. పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడంతో పాటు, కోయంబత్తూరులో జరిగే రైతుల సదస్సులో పీఎం కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేయనున్నారు.ఈ పర్యటనపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "నవంబర్ 19న పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణుల వద్దకు వెళ్లాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు. సత్యసాయి బాబా సమాజ సేవను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని గుర్తు చేసుకున్నారు.షెడ్యూల్ ప్రకారం, ప్రధాని బుధవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం చేరుకుని, శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని సందర్శించి నివాళులర్పిస్తారు. అనంతరం 10:30 గంటలకు జరిగే శత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా గౌరవార్థం ఒక స్మారక నాణెం,
ప్రత్యేక స్టాంపులను విడుదల చేసి, సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.అక్కడి నుంచి ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు బయలుదేరి వెళతారు. మధ్యాహ్నం 1:30 గంటలకు 'దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు 2025'ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా పీఎం కిసాన్ పథకం 21వ విడత కింద రూ. 18,000 కోట్లకు పైగా నిధులను విడుదల చేస్తారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల నుంచి సుమారు 50,000 మంది రైతులు, నిపుణులు పాల్గొననున్నారు.

## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

భారత ప్రజలను ఉగ్రవాదం నుంచి రక్షించుకునే హక్కు దేశానికి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. రష్యాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో ఆయన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడ దని ఆయన అన్నారు. ఉగ్రవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ధోరణి ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం అనేది ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీవో సదస్సులో పాల్గొన్నారు. అంతకుముందు రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లవ్రోవ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఇరువురు ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం.

## ట్రబుల్ షూటర్ కు విషమ పరీక్ష..

- మొదటి పేజి తరువాయి

నింపేందుకు బయల్దేరారనే టాక్ ఉంది. అటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ కూడా అదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. పార్టీ రజతోత్సవ సభ తర్వాత హరీశ్ రావు జిల్లాల పర్యటనకు బ్రేక్ పడింది. ఒక వేళ వెళ్లాల్సి వచ్చినా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అనుమతి తీసుకోవాల్సి వచ్చేది. అనూహ్యంగా ఇవాళ బావాబావమర్దులు ఇద్దరూ జిల్లాల పర్యటనకు వెళ్లడం కారు పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

**రజతోత్సవం తర్వాత సిద్ది పేటకే పరిమితం**

2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీకి సైతం రెండు మూడు సార్లు మాత్రమే హాజరయ్యారు. ముఖ్యంగా ఫాంహౌస్ లోనే ఉంటున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలోనూ ఆయన ప్రచారం.. నిర్వహించలేదు. పార్టీలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు కీలకంగా వ్యవహరి స్తున్నారు, ఏప్రిల్ 27 న నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఇన్ చార్జిగా మొదట హరీశ్ రావు పేరు ప్రకటించిన కేసీఆర్ తర్వాత పక్కన పెట్టేశారు. మిగతా నేతలందరినీ కేసీఆర్ తెరపైకి తెచ్చారు. ఆ తర్వాత క్రమంగా ఉమ్మడి మెదక్ జిల్లాకు.. తర్వాత సిద్దపేటకు పరిమితం చేశారు. తర్వాత కూడా ఆయన జిల్లాల పర్యటనకు వెళ్లాల్సి వస్తే గులాబీ బాస్ కేసీఆర్ అనుమతి తీసుకో వాల్సిన పరిస్థితి ఉందని టాక్ ఉంది.

**జోష్ నింపేందుకే..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలైంది. పార్టీ కేడర్ నైరాశ్యంలోకి. వెళ్లిపోయింది. దీంతో జిల్లాల్లో పర్యటించాలని హరీశ్ రావును ఆదేశించినట్టు తెలుస్తోంది. క్రమంలోనే ఆయన ఇవాళ వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీశ్ రావు గులాబీ సైన్యంలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు జిల్లాల బాట పట్టాల్సి వచ్చిందనేది బీఆర్ఎస్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## ప్రత్యేక శ్రద్ధతోనే పట్టణ ప్రగతి

- మొదటి పేజి తరువాయి

దినోత్సవం జరుపుకొనే 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని, తద్వారా దేశాన్ని ప్రపంచంలోనే గొప్ప దేశంగా తీర్చిదిద్దాలన్న ప్రధాని కల నెరవేర్చడంలో మేమూ భాగస్వాములమవుతాం. మేము కూడా 'తెలంగాణ రైజింగ్–2047' పేరుతో బృహత్ ప్రణాళిక రూపొందించుకున్నాం. అప్పటికల్లా దేశ జీడీపీలో మా వాటా 10 శాతం కావాలన్నది లక్ష్యం. ఇందుకోసం కేంద్రం సహకరించాలి. ఈ క్రమంలో మేము రూపొందించుకున్న ప్రాజెక్టులు ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిగణనలోకి తీసుకొని వెంటనే అనుమతులు ఇవ్వాలి. మెట్రోరైల్ విస్తరణ, మూసీ అభివృద్ధి, రీజినల్ రింగురోడ్డు, రేడియల్ రోడ్లు, కృష్ణా, గోదావరి జలాల తరలింపు, ట్రాఫిక్ సమస్య పరిష్కారం వంటి అనేక పథకాలు చేపట్టాం. వీటికి కేంద్రం సహకారం అందించాలి. ఇప్పటికే హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌గా ఎదిగింది. కొత్తగా పెట్టుబడులను ఆకర్షించేందుకే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ కట్టబోతున్నాం. దేశాభివృద్ధిలో పట్టణాభివృద్ధిది కీలకపాత్ర. ఇందులోనూ మెట్రోపాలిటన్ నగరాల కోసం ప్రత్యేక విధానం ఉండాలి. కరోనా తర్వాత విదేశీ పెట్టుబడుల విధానంలో మార్పులు వచ్చాయి. పెట్టుబడులు పెట్టేందుకు చైనాతోపాటు మరో దేశం కోసం వెతుకుతున్నారు. వారి దృష్టి మన దేశంవైపు మళ్లేలా చూడాలి. ఇందుకోసం విమానాశ్రయాలు, ఓడరేవులకు అనుసంధానం పెంచాలి. ముఖ్యమంత్రుల సమస్యలు ఎలా ఉంటాయో 13 ఏళ్లు సీఎంగా పనిచేసిన ప్రధాని మోదీకి బాగా తెలుసు. రాష్ట్రాల అభివృద్ధికి సహకరిస్తే ఆయనను పెద్దన్నలా భావిస్తాం. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయాలని అంబేద్కర్ అన్నారు. కానీ నేను అది అడగడంలేదు. మౌలిక వసతులు మాత్రం ఇవ్వాల్సిందే.
దిల్లీ, అహ్మదాబాద్‌ల మాదిరిగానే మేము చేపట్టిన మూసీ ప్రాజెక్టుపై కూడా కేంద్రం శ్రద్ధ పెట్టాలి. సిలికాన్ వ్యాలీలో మా యువకులు అనేక మంది పనిచేస్తూ అమెరికా ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. అలాంటిది దేశ ఆర్థికాభివృద్ధిలో మేము ఎందుకు భాగస్వాములం అవం? ఇందుకు మాకు కావాల్సిందల్లా కేంద్ర సహకారమే. పరిపాలన విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజకీయాలు ఉండవని మాట ఇస్తున్నా. చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రశేఖరరావు ఎవరు ముఖ్యమంత్రులుగా చేసినా తెలంగాణ అభివృద్ధి విధానంలో మాత్రం ఎలాంటి మార్పులు లేవు. విధానపరమైన శూన్యత ఎప్పుడూ ఏర్పడలేదు. నాయకులతో విభేదాలు ఉండవచ్చు కాని వారి విధానాల విషయంలో మాత్రం కాదు. ఒకవేళ ఏవైనా బాగోలేకపోతే వాటిని మెరుగుపరుచుకుంటూ ముందుకు వెళ్తాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడతాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# బొజ్జ తండా పంచాయితీ వాసుల్ని పట్టించుకునే నాధుడే లేడా




**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్ హాథిరాం నాయక్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం లోని బొజ్జ తండా గ్రామపంచాయతీ లో దుర్వాసనకు దగ్గరగా పరిశుభ్రతకు దూరంగా అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామ ప్రజలు ఎన్నిసార్లు పంచాయతీ సెక్రెటరీ జూలూరుపాడు ఎంపీడీవోకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న మారని తీరు ప్రజల అవస్థలను పట్టించుకోని నాధుడు లేడు అంటూ పంచాయతీలో వీధిలైట్లు లేక పరిశుద్ధ పంచాయితీ వర్కర్లు సైతం మాకు జీతాలే లేవంటూ భిక్షాటన చేసే పరిస్థితి ఇకనైనా అధికారులు మేల్కొని బొజ్జ వీధిలైట్లు ఎలిగేలా డ్రైనేజీ శుభ్రం చేసేలా ట్రాక్టర్లు రెండు నెలల నుంచి ఉన్న చెత్తని తీయాలని బోజ తండా వాసులకు తీయాలని కోరుకుంటున్నారు

# షాద్ నగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 41 రోజులు నిత్య అన్నదానం

- ఈనెల 22 వ తేదీ శనివారం నుండి చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్న దాన కార్యక్రమం ప్రారంభం
- స్తానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా మొదటి రోజు భిక్ష ప్రారంభం




**సి కే న్యూస్ షాద్ నగర్:నవంబర్ 18:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో గల చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో ఈనెల నవంబర్ 22 వ తేదీ నుండి జనవరి 01 వ తేదీ వరకు 41 రోజుల పాటు అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణను నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2016 వ సంవత్సరం నుండి చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22 శనివారం మొదటి భిక్ష ను స్తానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా ప్రారంభిస్తారని తెలిపారు. నేటికి తొమ్మిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు , అనేకమంది దాతల సహకారంతో నిర్విరామంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా అయ్యప్ప సేవలో సేవా సమితి సభ్యులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి సహకరించే భక్తులు 9346652525, 9395160066, 9396311873, 9949450594 మరియు 9985558855 నెంబర్లను సంప్రదించాలని కోరారు..

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్ మండల కేంద్రంలో ఈ రోజు అన్ని గ్రామాల సొసైటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి గారు,తెలంగాణ ప్రభుత్వ విప్-శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారు, మత్స్య పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయి కుమార్ ,రాష్ట కార్యదర్శి జానకిరామ్ , జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారావు , మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, గార్ల సహకారంతో పల్లెపహాడ్,పారుపల్లి, కొరటికల్, మోరిపిరాల, రహీమ్ ఖాన్ పేట,ఖప్రాయిపల్లి,తుక్కపురం,కూరెళ్ళ,రాయిపల్లి ,పల్లెర్ల సొసైటీలకు చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సలీం, నరేష్,చరణ్, సయీద్ ,సొసైటీల అద్యక్షు,ప్రధాన కార్యదర్శులు,సభ్యులు పాల్గొన్నారు...ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి,తెలంగాణ ప్రభుత్వ విప్%-%శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయి కుమార్,రాష్ట కార్యదర్శి జానకిరామ్ గార్లకు చేప పిల్లలు పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు...

# సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు రెండో విడత రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రోత్సాహకం.

- తెలంగాణకు చెందిన అభ్యర్థులందరూ అర్హులే..
- గతంలో దరఖాస్తు చేసుకోలేని అభ్యర్థులకు అవకాశం...
- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబరు 18,**సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు శుభవార్త. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంలో భాగంగా సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థుల కు రూ.లక్ష ప్రోత్సాహకం కోసం అర్హులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. ఈ పథకంలో భాగంగా గతంలో మెయిన్స్ కు ఎంపికై ఇప్పటికే లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందుకున్న వాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని, తెలంగాణ కు చెందిన ఇతర అభ్యర్థులు ఎవరైనా ఇంటర్వ్యూలకు ఎంపికైతే వారికి కూడా ఈ ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. సమాచారం లేకపోవడం వల్ల తాము దరఖాస్తు చేసుకోలేదని, సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యామని, తమకు ఆర్థిక ప్రోత్సాహకం అందించాలని పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారని, ఈ నేపథ్యంలో వారికి కూడా అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అభ్యర్థులు తమ దరఖాస్తులను, వివరాలను ఈ నెల 21వ తేదీ లోపు హైదరాబాద్ సింగరేణి భవన్ లో అందజేయాలని కోరారు. త్వరలో అర్హులందరికీ రెండో విడత లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు వెల్లడించారు.

**తెలంగాణ యువతకు చేయూతగా రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం..**

గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం ద్వారా మొదటగా మెయిన్స్ కు ఎంపికైన 140 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేయగా.. వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూలకు ఎంపికైన 20 మందికి మరో విడతగా రూ.లక్ష చొప్పున సాయం అందించగా.. వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో టాపర్గా నిలిచిన 11వ ర్యాంకర్ కూడా ఇందులో ఉన్నారని వివరించారు. ఈ ఏడాది ప్రిలిమ్స్ పాసైన 202 మందికి ఆర్థిక చేయూత అందించగా.. 43 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని వెల్లడించారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇంటింటికిలిగ్రామీణ కుటుంబ సర్వే



**పాలకులు మారిన ప్రజల బతుకులు మాత్రం మారడం లేదు**

**గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక కుంటుపడిన అభివృద్ధి....**

**వేముల బిక్షంసిపిఎం పార్టీమండల కార్యదర్శి.......**

**సీ కే న్యూస్** 18.11.2025. మంగళవారం రోజున సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఆత్మకూర్ ఎం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఇంటింటికి గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షంపాల్గొని గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోగ్రామీణ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో అనేక రకాలుగా అన్ని వర్గాల ప్రజల సమస్యలు నెలకొన్నాయని పాలకులు మారుతున్నారు తప్ప ప్రజల బ్రతుకులు మారడం లేదని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి మొత్తం కుంటుపడిందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అన్నారు ప్రజలకు కావాల్సింది గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని గ్రామంలో మొత్తం పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు తిమ్మాపురం నుండి సర్వేపల్లి గ్రామ వరకు బీటీ రోడ్డు వేయాలి తిమ్మాపురం గ్రామంలో కొత్త పింఛన్లుసిసి రోడ్లువైకుంఠధామం స్మశాన వాటికను సీసీ రోడ్డువెంటనే ప్రారంభించాలని వీధిలైట్లు వేయాలనిఅన్నారుఈ సర్వే ద్వారా గ్రామంలో ప్రజల వద్ద అనేకమైనటువంటి సమస్యలు మా దృష్టికి వస్తున్నాయని భవిష్యత్తులో ఈ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు

ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రాసముల సత్తయ్య తుమ్మల సత్యనారాయణ రెడ్డి కోసన బుచ్చయ్య తలుపునూరినరసయ్య బొంత మల్లయ్య వేముల నర్సయ్య తోటకూరి రామ నర్సయ్య బొంత లక్ష్మయ్య మేడోజు శ్రీనివాస చారిపాల్గొన్నారు

# ప్రైవేటు ఆలయాలను ప్రభుత్వంలో విలీనం చేయాలి...

- అలవాల రాజా మాదిగ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 18,**కార్తీక మాసం సందర్భంగా నర్సాపురం గ్రామం లోని చిన్న అరుణాచలం గుడికి వచ్చిన మహిళా భక్తులకు అగ్ని ప్రమాదం జరిగి గాయాలు కావడం బాధాకరం అని ఈ మధ్యకాలంలో చాలామంది భక్తుల నుంచి భారీగా విరాళాలు సేకరించి ప్రైవేటు ఆలయాలను నడుపుతూ నిబంధనలు పాటించడం లేదని సామాజిక ఉద్యమ నేత అలవాల రాజా మాదిగ అన్నారు. దేవుడిపై ఉన్న భక్తితో ఆలయాలకు భక్తుల వెళుతుంటే ప్రైవేటు ఆలయాల వారు భక్తుల నుండి దోపిడీ చేస్తున్నారని,ప్రైవేట్ ఆలయాలకు భక్తులు అధికంగా రావాలని రకరకాల ప్రయత్నాలు చేస్తూ రాబట్టుకుంటున్నారని అన్నారు...

ప్రైవేటు ఆలయాల వారు కోట్లను గడిస్తున్నారని, దేవాదాయ శాఖ ప్రైవేటు ఆలయాలన్నిటిని దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అన్ని నిబంధనలు పాటించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తుందని అన్నారు. దుమ్ముగూడెం మండలం లోని నర్సాపురం గుడిలో జరిగిన ప్రమాదం బాధాకరం అని, మరే భక్తునికి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.





**సి కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్ :**మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమక్షంలో అధికారులు, ఉద్యోగులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు,

అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పోస్టర్ ను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, టీజేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, వైద్య శాఖ అధికారి డా.మనోహర్,జిల్లా , పలు విభాగాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో నాగులవంచ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు

## విజయవాడ- డోర్నకల్ ప్యాసింజర్ రైలు హాల్ట్ పునరుద్ధరణ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో నాగులవంచ రైల్వేస్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు సమకూరాయి. ఈ ప్రాంతం నుంచి తరచూ.. మధిర, ఖమ్మం, కొండపల్లి, విజయవాడ, హైదరాబాద్ లకు వివిధ పనుల మీద ప్రజలు, ఉన్నత విద్య కోసం విద్యార్థులు వెళుతుంటారని..కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే జీఎం దృష్టికి గతంలో తీసుకెళ్లారు. నిజాం కాలం నాటి ఈ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు కల్పించాలని, పలు సర్వీసులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ హుటాహుటిన పనులు చేయించారు. స్టేషన్ లో అదనంగా లైట్లు, బెంచీల ఏర్పాటు

మూడో లైన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పుడున్న బెంచీలకు అదనంగా ప్లాట్ ఫామ్ -1 వద్ద పనులు చేపట్టినట్లు రైల్వే జీఎం తెలిపారు. స్టేషన్ భవనాన్ని ఆధునికీకరించామని, బుకింగ్ కౌంటర్ లో ఎల్ఈడి లైట్, ఒకటో ప్లాట్ ఫార్మ్ వెంట 14 లైట్లు, సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

విజయవాడ-డోర్నకల్ సర్వీస్ కు హాల్ట్ సౌకర్యం

ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి విజ్ఞప్తి మేరకు.. నాగులవంచ రైల్వే స్టేషన్ లో విజయవాడ- డోర్నకల్ ప్యాసింజర్ రైలుకు హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు జీఎం తెలిపారు. గత నెల 25వ తేదీ నుంచే ఇది అమలవుతున్నట్లు పేర్కొన్నారు.

ఎంపీ రఘురాం రెడ్డికి రైల్వే ప్రయాణికుల కృతజ్ఞతలు

దశాబ్ద కాలంగా నాగులవంచ రైల్వే స్టేషన్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని..ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి.. వాటి పరిష్కారానికి కృషి చేశారని నాగులవంచకు చెందిన పలువురు రైల్వే ప్రయాణికులు, నాగులవంచ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక...

- కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి...
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం...
- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు...
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వ విద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.

**డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు.**

మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 01 నుండి 08 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య మంత్రి జిల్లా పర్యటన ఖరారైంది.

**ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం.**

సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్లు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వ విద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ.**

కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు. 300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు తో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్.**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.

**యువతకు ఉపాధి – జిల్లాకు అభివృద్ధి.**

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%-% పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం...

- మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేసిన సిబ్బంది..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్) నవంబర్ 18,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో తాము క్రియాశీలక భాగస్వాములు అవుతామని, డ్రగ్స్‌కు దూరంగా నిలిచి మత్తు పదార్థాల రహిత జీవన శైలిను అనుసరిస్తామని ప్రతిజ్ఞ వ్యక్తం చేశారు. జిల్లా ప్రజల్లో ఎవ్వరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు జాగృతి కల్పించడానికి కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, నిల్వ లేదా అక్రమ రవాణా వంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందజేస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, సుదర్శన్ సూపరింటెండెంట్, మోహన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీలక్ష్మీబాయి జయంతి




**పలమనేరు నవంబర్ 18 సీకే న్యూస్:**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (%ూదీవూ%)ఆధ్వర్యంలో మంగళవారం పలమనేరు నగరంలోని ఒక ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జయంతి ఉత్సవం జరిపారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి తిరుపతి %ూదీవూ% విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ గారు, పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది ఎల్. భాస్కర్ గారు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక అని ఆమె 1828వ సంవత్సరం నవంబరు నెల 19 న మహారాష్ట్ర కు చెందిన వారణాసిలో నవంబర్ 19, 1828వ సంవత్సరంలో జన్మించిందని ఈమె తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే, భాగీరథీబాయిలు అని ఆమె తల్లి చాలా తెలివైనదీ, ఆధ్యాత్మిక ధోరణి మెండుగా ఉండి లక్ష్మీబాయి గారిని ముద్దుగా మను అని పిలుచుకునేవారు అని కత్తిసాము, గుర్రపుస్వారీ, తుపాకీ పేల్చడం వంటి విద్యలంటే మనూకు మక్కువ ఎక్కువ. ఖడ్గం ధరించి, కళ్ళెం బిగించి గాలి విసురుకు ఉవ్వెత్తుగా ఎగిరే కురులతో గుర్రపు స్వారీ చేస్తూ నానా సాహెబ్ వెంట మనూబాయి దుసుకొని పోయేది అని లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసులోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది అని దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది అని ఝాన్సీలో మే 10, 1857లో మీరట్ లో భారత సిపాయిల తిరుగుబాటు మొదలయింది అని బ్రిటిష్ కి వ్యతిరేకంగా ఇది మొదటి తిరుగుబాటుగా నిలిచింది అని ఈ సమయంలో ఝాన్సీ లక్ష్మీబాయి గారు ముఖ్య పాత్ర పోషించారని,పందులంటే ముసల్మానులకు ద్వేషమని, హిందువులకు ఆవులంటే పవిత్రమైనవని తెలిసినా కాని, వాళు ్ళ యుద్ధములో తుపాకి గుండ్లు తగలకుండా వేసుకొనే తొడుగులకు, వాళ్ళు వాడే తుపాకీలకు పందులు, ఆవుల కొవ్వుని పూసారు. బ్రిటిష్ అధికారులు వాళ్ళను వాటిని వాడవల్సిందిగా బలవంత పరిచి, ఎవరైతే వినలేదో వాళ్ళని శిక్షించడం మొదలుపెట్టారు అనిఇంతలో, మే 1857లో భారతదేశం ఉత్తర ఖండంలో మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం మొదలైంది అని ఈ క్లిష్ట పరిస్థితులలో ఆమె తన సత్తాని చాలా వేగంగా ప్రదర్శించి, ఝాన్సీ యుద్ధానికి సేనలను సమర్థవంతంగా తయారుచేసింది. ఈ తన సమర్థత వలన లక్ష్మీబాయి మధ్య కాలంలో వచ్చిన సామ్రాట్ల కలవర సమయములో కూడా ఝాన్సిని శాంతియుతంగా ఉంచి మార్చి 23 1858 లో బ్రిటిష్ బలగాలు ఝాన్సీ ని ఆక్రమించుకున్నప్పుడు ఆమె యుద్ధ వీరులతో కలిసి లొంగ కూడదని నిర్ణయించుకొని యుద్ధము సుమారు రెండు వారాలు జరిగి ఆమె తన బలగాలను తన చుట్టూ ఏర్పరచుకొని బ్రిటిష్ కి వ్యతిరేకంగా చాలా భయంకరంగా యుద్ధం చేసి బ్రిటిష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించింది. మొట్టమొదటి స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి గారు బ్రిటిష్ వాడి తూటాలకు యుద్ధభూమిలో దేహమైన ప్రాణమైన ఈ భరతమాతకే సమర్పణమంటూ భరతమాత ఒడిలో తుది శ్వాస విడిచింది. ఎంతో త్యాగము సాహసము చేసి మహిళ అంటే పూలు కాదు నిప్పు రవ్వలు భారత వీర మహిళలు అంటూ గుర్తుచేసి నేటి యువతీ యువకులకు ఆదర్శంగా నిలిచిన లక్ష్మీబాయి గారి జీవిత చరిత్రను మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. భారతదేశ భోగంతో కాదు త్యాగంతో నిండిందని ఇలాంటి ఎంతోమంది స్వతంత్ర వీరుల త్యాగ ఫలితమే మన స్వతంత్రమని స్వతంత్ర భారతావనిలో మన వంతువనం ఏ దేశం కోసం సమయం ఇచ్చి దేశం కోసం ఆలోచన చేస్తూ నిత్యజీవితం కోసం జీవితం దేశం కోసం అని చెప్పిన వివేకానందుని మాటను మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %ఖ. ూ%. ఉమా మహేష్ గారు పూర్వ ఏబీవీపీ నాయకులు,వంశీ కృష్ణ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలించాలి,



**ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి**

**నవంబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ కేంద్రంలో, ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నాడు, యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల పై వినియోగాన్ని మండలం లో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములని చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి సూచించారు.

మంగళవారం పట్టణ కేంద్రం లొ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల , వినియోగంపై అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం 15 ఆగస్టు 2020 నుంచి నషాముక్త్ భారత్ అభియాన్‌ను దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాలు పూర్తిగా డ్రగ్స్ రహిత భారతదేశంలో స్వేచ్ఛగా జీవించాలన్నదే నషాముక్త్ భారత్ అభియాన్ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, ఎస్ ఐ 2, బిక్య నాయక్,ఏ ఎస్ ఐ శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం, పోలీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ప్రకాశ్ రెడ్డి మానసా రెడ్డి రిసెప్షన్ కు హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి.













**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సామరామిరెడ్డి సామ సరస్వతి కొడుకు సూర్య ప్రకాష్ రెడ్డి రిసెప్షన్ కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో వలిగొండ మండల జిల్లా నాయకులు మండల నాయకులు వాకిటి అనంతరెడ్డి యుగేందర్ రెడ్డి నూతి రమేష్ పాశం సత్తిరెడ్డి కనుక కిష్టయ్య తుమ్మల శ్రీనివాస్ బండారు నరసింహారెడ్డి చిట్టేడి జనార్ధన్ రెడ్డి పులి పలుపుల రాములు గౌడ్ తుమ్మల వెంకటరెడ్డి మొగుళ్ల శ్రీనివాస్ ఐటీపాముల ప్రభాకర్ కట్ట సత్తయ్య రిటైర్డ్ లైన్మెన్ ఆకుల మల్లేశం ఆత్మకూరు మాజీ జెడ్పిటిసి పలుసం సతీష్ గౌడ్ భీమా నాయక్ బెలిదే నాగేశ్వర్ వెంకట పాపిరెడ్డి ఇంద్రసేనారెడ్డి సత్యం బంధారపు లింగస్వామి గౌడ్ బత్తిని పాండు సతీష్ బత్తిని నాగేష్,స్థానిక ఎమ్మార్వో సిబ్బంది స్థానిక ఎండిఓ సిబ్బంది తదితరులు సమరామిరెడ్డి బంధుమిత్రులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వలిగొండ మాజీ సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్.




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో

కార్తీకమాసం 28 వ రోజున మాసశివరాత్రి సందర్భంగా వలిగొండ శ్రీ శివాలయం లో పరమేశ్వరుడు కి రుద్రాభిషేకం అన్నపూజ కార్యక్రమం వలిగొండ మాజి సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్ ముదిరాజ్ గారు పూజ కార్యక్రమాలు చేయడం జరిగింది వాళ్ళకి ఆశీర్వచనం తీర్థ ప్రసాదం నిర్వహించడం జరిగింది..ఓం నమః శివాయ ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి...

**మాజీ కౌన్సిలర్ చల్లూరి మురళీధర్ రెడ్డి..**



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, నవంబర్ 18, సి కే న్యూస్:**పెద్దఅంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని సూర్యవంశి కాలనీలో రెండవ సంవత్సరం కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకుని లక్ష దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ చల్లూరి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాళహస్తి దేవస్థానం ఉత్సవమూర్తులకు కళ్యాణ మహోత్సవం నిర్వహించగా, తరువాత స్పటికలింగానికి మహాభిషేకం చేశారు. అనంతరం భక్తులు కోటి వత్తులతో లక్ష దీపాలను వెలిగిస్తూ ప్రత్యేక పూజలు ఆచరించారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో వేడుకను మరింత శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివ కళ్యాణం, కోటి లక్ష దీపోత్సవం, స్పటికలింగానికి మహాభిషేకం కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట నర్స రాజు,, రమ్య వివాహ రిసెప్షన్, హాజరైన జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు,



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామంలో బిరుదు రాజు రామరాజు,, ధనలక్ష్మి. గార్ల పెద్ద కుమారుడు వెంకట నర్సరాజు,, రమ్య వివాహానంతనం రిసెప్షన్ లో పాల్గొని నవ దంపతుల్ని ఆశీర్వదించిన. మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అమ్మటి వెంకటేశ్వరరావు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్... శ్రీ చెన్నకేశవ దేవస్థాన కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు... మధిర టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బాహతం వనిజ... నవతెలంగాణ రిపోర్టర్ నందు. ఎస్.కె నూర్ మొహమ్మద్. నారాయణ పాల్గొన్నారు

## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పరీక్షలో గోల్డ్ మెడల్ అందుకున్న వేర్పుల జేసీత.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** వైరా శాంతినగర్ లోని మేరీ ఇమాక్యులేట్ హై స్కూల్ నందు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన రాత పరీక్షలో నాలుగో తరగతి గణితం శాస్త్రంలోవేర్పుల జేసీతకు మెరిట్ అవార్డును, గోల్డ్ మెడల్ ను ప్రిన్సిపాల్ యమున, కరస్పాండెంట్ మీన. అందజేశారు. స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువులోముందుండాలని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఉన్న స్థానంలోకి వెళ్లాలని మా స్కూలు ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులకు తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.ం

## పెగళ్లపాడు లో సింగరేణి సి ఎస్ ఆర్ గ్రంథాలయ శంకుస్థాపన

ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి సీఎండి బలరాం నాయక్







**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) నవంబర్ 18,**సాధారణంగా సింగరేణి సీఎండీ అంటే పెద్ద పట్టణాల్లోనే చూడగలిగే అధికారి, సింగరేణి సీఎండీ అంటే దూరం నుంచే చూసే స్థాయి అధికారి. అలాంటి అత్యున్నత స్థాయి అధికారి ఒక మారుమూల గ్రామానికి స్వయంగా రావడం అరుదైన విషయం. అయితే సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఐ ఆర్ ఎస్ ఉమ్మడి పేగుళ్లపాడు గ్రామం కు రావడంతో గ్రామమంతా ఉత్సాహభరితంగా మారింది. ఎన్నడూ సీఎండీని ప్రత్యక్షంగా చూడని గ్రామస్తులు ఆయన రాకను పండుగలా భావించి ఘన స్వాగతం పలికారు.ఇల్లందు ఏరియా, టేకులపల్లి మండలం, పెగళ్లపాడు గ్రామంలో సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా నిర్మించ తలపెట్టిన గ్రంథాలయ భవనం భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎండీ ఎన్. బలరామ్ ఐ ఆర్ ఎస్ మారుమూల గ్రామాన్ని సందర్శించడం పట్ల ప్రజలు అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయన సహజ స్వభావం, వినయపూర్వక ధోరణి, అహంకారం లేని వ్యక్తిత్వం గ్రామస్తులను మరింత ఆకట్టుకుంది.గ్రంథాలయం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఉదారంగా అందించిన లక్కినేని శ్యామ్ బాబు ని సీఎండీ ప్రత్యేకంగా అభినందించారు, పెగళ్లపాడు గ్రామ అభివృద్ధికి భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామని సిఎండి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సీఎండీ బలరామ్ ఐ ఆర్ ఎస్ సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎల్వి సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, డీజీఎం పర్సనల్ తుకారాం పలువురు అధికారులు , లక్కినేని సురేంద్ర రావు, సునావత్ భిక్కులాల్, మాజీ ఎంపీటీసీ బానోత్ సరోజినీ, మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ ఇందిరా, లక్కినేని మురళి, భూక్యా లింభ నాయక్, బానోత్ మోతిలాల్, భూక్యా హీరాలాల్, భూక్యా భంగ్య, భూక్యా మాంజిలాల్, భూక్యా జగ్గు, భూక్యా సాగర్, బానోత్ నాగేశ్వరరావు, అంగోత్ విజయ్, తేజవత్ కోటేష్ కోటేష్, నవీన్, గోవర్ధన్, చిన్న చారి, సునావత్ మహేష్, సాయిప్రశాంత్ రాథోడ్, తదితర గ్రామ పెద్దలు, నాయకులు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కవులు సమాజ సంపదతో సమానం...

- కవిగా రానించాలంటే అన్ని రంగాల్లో పట్టుండాలి.
- గ్రంథాలయా భివృద్ధికి కృషి...
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),నవంబర్ 18,**కొత్తగూడెం : కవులు, కళాకారులు ఈ సమాజ సంపదతో సమానమని, అలాంటి వారు ప్రపంచంలోని అన్ని రంగాలపై విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని, ఉప్పుడే కవులుగా రానించగలరని ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివ రావు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో చైర్మన్ పసుపులేటి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన ఎంఎల్ మాట్లాడుతూ ఓ కవి కలం నుండి జాలువారే ప్రతీ సిరా చుక్క వేయి మెదళ్లను కదలించగలిగే శక్తిగా ఉండాలని, బడబాగ్నిని రగిలించే అక్షరానికి అంతటి మహత్తర శక్తి ఉంటుందని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా కవులుగా ఉండటం ఎంతో అదృష్టమని, మీరు రాసే కవితలు, రచనలు రాబోయే రోజుల్లో చక్కటి ప్రాచుర్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. తనకు పుస్తక పఠనం అంటే ఎంతో ఇష్టమని, అనేక మంది కవులు, రచయితలు రాసిన పుస్తకాలను చదివినట్లు చెప్పారు. విద్యార్థులు పుస్తక పఠనం పై మక్కువ పెంచుకోవాలని, పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు పుస్తకాలతో దోస్తే చేస్తే మేలు జరుగుతుందని చెప్పారు. ఇంత ఘనంగా గ్రంథాలయవారోత్సవాలు నిర్వహించడం అభినందనీయం అని, గ్రంథాలయానికి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసి గ్రంథాలయాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఎలి కవులను సన్మానించారు. ముందుగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి సాబిర్ పాషా గ్రంథాలయ కార్యదర్శి కరుణకుమారి, ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగి అసోసియేట్ అధ్యక్షురాలు కె అంబిక, గ్రంధపాలకురాలు గుమ్మడి మణిమృదుల, మధుబాబు, వాణి, సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## జల్ సంచయ్-జన్ భాగీదారీ జాతీయ అవార్డును సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పటిల్ చేతుల మీదుగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అవార్డు స్వీకరణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీటి సంరక్షణలో సాధించిన విశేషఫలితాలకు గానూ ప్రతిష్ఠాత్మక 'జల్ సంచయ్%-%జన్ భాగీదారీ' ( జె ఎస్ బి) జాతీయ అవార్డును కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ సి.ఆర్. పటిల్ గారి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డీఆర్డీవో విద్యా చందన తో కలసి మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో స్వీకరించారు.

జిల్లా వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయంతో 29,103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయస్థాయి మూడో జోన్‌లో కేటగిరీ%-%3లో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించింది. ఈ విజయానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చిన ప్రజల భాగస్వామ్యం, గ్రామస్థాయి సంస్థల చురుకుదనం, శాఖల సమన్వయం కారణంగానే ఈ జాతీయ అవార్డు సాధ్యమైంది. జల్ సంచయ్%-%జన్ భాగీదారీ కార్యక్రమం కేవలం ప్రభుత్వ ప్రాజెక్ట్ కాకుండా, నీటి విలువపై ప్రజల్లో అవగాహన పెంచిన సామూహిక జల సంరక్షణ ఉద్యమంగా మారింది అని అన్నారు.

జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ పనులు భూగర్భ జలాల పెంపు, చెరువులు%-%వాగుల పునరుద్ధరణ, వ్యవసాయ నీటి భద్రతను గణనీయంగా మెరుగుపరిచాయి అని పేర్కొన్నారు.

ముఖ్యంగా ఇంకుడు గుంతల త్రవ్వకాన్ని భారీ ఎత్తున చేపట్టడం ద్వారా వర్షపు నీరు వృథాగా కాకుండా భూగర్భ జలాలుగా మారేందుకు, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రోడ్లు పక్కన నీరు నిల్వ అయ్యే ప్రదేశాలు, గ్రామ స్థాయి సంస్థల వద్ద ఇంకుడు గుంతలను విస్తృతంగా ఏర్పాటు చేశాము అని తెలిపారు.

ఈ ఇంకుడు గుంతలు వర్షపు నీటిని నేలలోకి వెళ్లి, గ్రామాల్లో నీటి లభ్యతను పెంచడంలో, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి అని అభిప్రాయపడ్డారు. శాఖలన్నీ సమన్వయంతో పనిచేయడం, గ్రామస్థాయి ప్రజల అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణం. భవిష్యత్తులో కూడా చెరువుల పునరుద్ధరణ, వాగుల అభివృద్ధి, వర్షపు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలను మరింత వేగవంతం చేస్తాము అని కలెక్టర్ అన్నారు.

**డీఆర్డీవో విద్యా చందన మాట్లాడుతూ**

గ్రామస్థాయిలో నీటి సంరక్షణపై విస్తృత అవగాహన, పనుల నాణ్యత, శాఖల సమన్వయం కలిసి జాతీయస్థాయి గుర్తింపుకు దోహదపడ్డాయి. ఈ విజయం మొత్తం జిల్లా బృందం కృషికి ప్రతీక అని తెలిపారు.

## ప్రజలభాగస్వామ్యంతో శతవసంతోత్సవాలాను జయప్రదం చేద్దాం....



**ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టాలి...**

**21న భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర ప్రచార జాతాలు...**

**యువతను చైతన్యవంతం చేసేవిధంగా జనసేవాదళ్ క్యాంపులు నిర్వహించాలి...**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్18,**

ప్రజల భాగస్వామ్యంతో సిపిఐ శాత వాసంతోత్సవాలను, డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన కొత్తగూడెం టౌన్, సుజాతనగర్,జూలూరుపాడు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ముఖ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సిపిఐ వంద సంవత్సారాలు పూర్తి చేసుకుంటున్న సందర్గంగా జాతీయ స్థాయి ముగింపు వేడుకలు, బహిరంగ సభ ఖమ్మం నగరం వేడుకవుతోందని, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వందేళ్లుగా పేద, బడుగు, బహీన వర్గాలకు, రైతులకు, కార్మికవర్గానికి సిపిఐ అందిస్తున్న సేవలు, ప్రజా పోరాటాలను ప్రజలకు వివరించేవిధంగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు, 40 దేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు పాల్గొంటున్నారని సాబీర్ పాషా తెలిపారు.ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్లో ప్రారంభమైన రెండు రాష్ట్ర ప్రచార జాతాలు ఈ నెల 21న జిల్లాలో ప్రవేశిస్తాయని, జిల్లాలోని పలు మండలాల్లో ఈ ప్రచారజాతాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ సందర్భంగా జిల్లా వ్యాపితంగా పది కేంద్రాల్లో జనసేవాదళ్ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని, మూడు వేల మంది యువకులను జనసేవాదళంగా సిద్ధంచేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్యా దస్రు, ఎస్ కె ఫహీమ్, మండల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వర్ రావు, దీటి లక్ష్మీపతి, కొమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సాదా బైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులుధరావత్ సురేష్ నాయక్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),నవంబర్ 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంగళవారం సేవాలాల్ సేన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా పట్టాదారు హక్కులు లేని రైతులు ప్రభుత్వ పిలుపు మేరకు నమ్మకంతో సాదా బైనామా దరఖాస్తులు సమర్పించినా, ఇప్పటి వరకు అవి పెండింగ్‌లో ఉంచడం ప్రజలతో మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. చాలా మంది గిరిజనులు మరియు చిన్న రైతులు దశాబ్దాలుగా సాగుచేస్తున్న భూములకు పూర్వ పట్టాలు లేకపోయినా, సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసిన తర్వాత కూడా వారికి న్యాయం జరగకపోవడం వల్ల తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు భూములపై సాగు రుణాలు, పంటలు, భూమి రక్షణ పథకాల ప్రయోజనాలు కోల్పోతున్నాయని ఆయన వెల్లడించారు.అలాగే, కొంతమంది లబ్ధిదారుల దరఖాస్తులు అధికారులు ఉద్దేశపూర్వకంగా నిలిపివేయడం, పంచనామాలు పూర్తయినా పట్టాలు జారీ చేయకపోవడం వంటి అవకతవకలపై విచారణ జరిపించి, న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి, సాదా బైనామా దరఖాస్తులను జిల్లా స్థాయిలో ప్రత్యేక గ్రామ సమీక్షా శిబిరాలు ఏర్పాటు చేసి తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలు చేపట్టాలని ఆయన హెచ్చరించారు. గిరిజనులు, చిన్న రైతులు, దళితులు భూమి హక్కు కోసం ఎదురుచూస్తున్న ఈ పరిస్థితిలో ప్రభుత్వం మౌనం పాటించడం ప్రజా మోసమని అభివర్ణించారు. ప్రజల భూమి హక్కు కోసం సేవాలాల్ సేన పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలునాయక్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.

భరోసా సెంటర్ ఎస్సై చల్లా అరుణ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 18,

భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలు,పోక్సో చట్టం,సోషల్ మీడియా/మొబైల్ ఫోన్ వినియోగం లో జాగ్రత్తలు,పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తదితర అంశాలపై ప్రాముఖ్యతను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరోసా సెంటర్ ఎస్సై అరుణ వివరించారు. అదేవిధంగా భరోసా బృందానికి చెందిన కో-ఆర్డినేటర్ రేణుక, లీగల్ సపోర్ట్ పర్సన్ శిరీష సభ్యులు అంబికా, రమాదేవి, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, రిసెప్షనిస్ట్ అనూష లు తమ తమ బాధ్యతలు వారు అందిస్తున్న సేవల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి డా. ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అనూరాధ, మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారులు మరియు సిబ్బంది, సఖి సిబ్బంది, మహిళా సాధికరికత కేంద్రం సిబ్బంది,ఆశా



వర్కర్లు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మొత్తం 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 18,

హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. కొత్తగూడెం రామవరం కు చెందిన కోరీ శ్రీకాంత్ ఫిర్యాదు ప్రకారం కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రంపూర్ తిలక్ నగర్ ఏరియాలో 10.05.2024 న తన మేనత్త లోద్ దూలారీ బాయి లోద్ శ్యామ్ లాల్ వారి కుమారుడు లోద్ రమేష్ వారి సొంత ఇంటిలో నివాసం ఉంటున్నాడు రమేష్ కు 13 సంవత్సరాలు క్రితం వివాహం జరిగి , ఇద్దరు పిల్లలు,తన భార్య గొడవ పెట్టుకుని వెళ్లిపోయినదని అతను లారీ డ్రైవర్ గా పనిచేస్తూ త్రాగుడుకు బానిస అయ్యాడని గతంలో 2015 సంవత్సరం వీరిద్దరిని చంపే ప్రయత్నం చేయగా టు టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేశారు ఆ కేసులో కోర్టులో రాజీపడినారని తదుపరి 2024.05.10 న రమేష్ చికెన్ తెచ్చి తన అమ్మకు ఇచ్చి చికెన్ వండించగా తనకు ఆ చికెన్ సరిపోలేదని కావాలని గొడవపడి చంపాలని ఉద్దేశంతో వారిద్దరిని రాడ్డు తో కత్తితో దాడి చేయగా దూలారీ బాయి తల కు కాలు చేతులకు బలమైన దెబ్బలు తగిలినవి, అదేవిధంగా తండ్రి శ్యామ్లాలాల్ ను ఎక్కడపడితే అక్కడ బలం గా కొట్టాడని తీవ్ర రక్త గాయాలైనయని అట్టి గొడవలో అడ్డుగా వెళ్లిన రమేష్ పిల్లలు కుమారుడు గణేష్ మరియు కూతురు గుణవతిని కూడా బలంగా కొట్టాడని వారికి రక్తం కారు చుండగా అది చూసి లోద్ రమేష్ పారి పోయినాడు, అని వెంటనే ఆ నలుగురిని 108 ద్వారా లోద్ శ్యామ్ లాల్ ను దూలారీ బయినీ, గణేష్, గుణవతి లను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ న్నారని ఫిర్యాదు ఇచ్చినారు, తిలక్ నగర్ రుద్రంపూర్ కు చెందిన లోద్ రమేష్ దాడి చేసిన



ఘటనలో ఫిర్యాదు అందుకున్న కొత్తగూడెం2 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఇ.రాజేష్ కేసు నమోదు చేసినారు, 2024.05.14 న చికిత్స పొందుతున్న దులారి బాయి చనిపోయినది, అట్టి కేసు విషయంలో అప్పటి ఇన్స్పెక్టర్ టి రమేష్ కుమార్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు .కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరుపక్షాల వాదోపవాదాలు విని లోద్ రమేష్ పై నేరం ఋజువు కాగా, భారత శిక్షాస్మృతి 302 ప్రకారం జీవిత ఖైదు ?1000 జరిమానా వేయి రూపాయల చెల్లించని పక్షంలో నాలుగు నెలల కారాగార శిక్ష ,307 ప్రకారము ఐదు సంవత్సరంలో జైలు శిక్ష 500 రూపాయల జారిమానా , జరిమానా చెల్లించనీ యెడల ఒక నెల సాధారణ జైలు 324 ప్రకారం 2 సంవత్సరంలో జైలు శిక్ష 500 రూపాయల జరిమానా చెల్లించనీ యడల ఒక నెల సాధారణ జైలు శిక్షణ విధిస్తూ తీర్పు చెప్పారు.. అనంతరం ప్రస్తుత కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి . ప్రతాప్ ఇట్టి కేసు విచారణను ముందుకు సాగించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మీ ప్రాసిక్యూషన్ నిర్వహించగా, నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు ( కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ) కోర్టు పి.సి. ఎల్. బిక్కు లాల్ లు సహకరించారు.

# విశాఖ స్టీల్ ప్లాంటుకు చంద్రబాబు వెన్నుపోటు

- మరోసారి ఆంధ్రుల ద్రోహిగా సీఎం చంద్రబాబు
- మాజీ మంత్రి విడదల రజిని ఫైర్
- వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి విడదల రజిని.
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు ఉరి బిగించే కుట్ర
- కేంద్రంతో కుమ్మక్కై సంస్థ ప్రైవేటీకరణకు సీఎం స్కెచ్
- సీఐఐ సదస్సులో 'వైట్ ఎలిఫెంట్' వ్యాఖ్యల వెనుక అర్థం అదే
- ప్రైవేటీకరణకు అనుకూలమని చంద్రబాబు సంకేతాలు
- మాజీ మంత్రి విడదల రజని స్పష్టీకరణ
- జగన్‌గారి వల్లనే ఆ 5 ఏళ్లూ ఆగిన ప్లాంట్ ప్రైవేటీకరణ
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకమని జగన్‌గారు వెల్లడి
- అదే విషయాన్ని కేంద్రానికి, ప్రధాని నరేంద్రమోదీకి నివేదన
- బహిరంగ సభలో లక్షలాది ప్రజల సాక్షిగా చెప్పిన శ్రీ వైయస్ జగన్
- ప్లాంట్‌ను కాపాడే మార్గాలు సూచిస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ
- ప్రెస్‌మీట్‌లో సాక్ష్యాధారాలతో సహా చూపిన మాజీ మంత్రి

తాడేపల్లి: సీ కే న్యూస్ సీఎం చంద్రబాబు కేంద్రంతో కుమ్మక్కై విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే కుట్రలకు తెర లేపారని, సీఐఐ సదస్సు తర్వాత ఆయన చేసిన వైట్ ఎలిఫెంట్ వ్యాఖ్యలు అందుకు బలం చేకూర్చే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి విడదల రజిని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్లాంట్ కార్మికులు పని చేయకుండా తిని కూర్చుంటున్నారంటూ, వారి వల్లే ప్లాంట్ నష్టపోయిందని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రైవేటీకరణ ఆలోచన చేస్తున్న కేంద్రానికి ఆయుధం అందించేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు స్టీల్ ప్లాంట్ కార్మికులకు చేసిన వాగ్దానాలకు, ఇప్పుడు చేసిన వ్యాఖ్యలు పూర్తి భిన్నంగా ఉన్నాయన్న విడదల రజిని, పథకం ప్రకారం ప్లాంట్ ప్రైవేటీకరణకు అడుగులు వేస్తున్నారని వివరించారు.

ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీ కాకపోయినా గడిచిన ఐదేళ్లు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా వైయస్ జగన్ నిలువరించగలిగారని, కానీ టీడీపీ సపోర్టుతో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ ప్రైవేటీకరణకు వేగంగా అడుగులు పడుతున్నాయని మాజీ మంత్రి ఆక్షేపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే, సంస్థను ప్రైవేటుపరం చేయడం లేదంటూ ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలని విడదల రజిని సవాల్ చేశారు.

ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే..:

**ప్రైవేటీకరణే చంద్రబాబు విజన్ ఫార్ములా:**

'విశాఖ ఉక్కు. ఆంధ్రుల హక్కు' అనే నినాదంతో, 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తుంటే సీఎం చంద్రబాబు చోద్యం చూడడమే కాకుండా, ఆంధ్రుల మనోభావాలతో ముడిపడిన ఆ సంస్థపై ఆయన చేసిన చౌకబారు విమర్శలు వేలాది కార్మికులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను వైట్ ఎలిఫెంట్‌తో పోల్చి మాట్లాడ్డం అత్యంత దారుణం. ఆ విధంగా ఆయన ప్లాంట్ కార్మికుల ఉద్యోగాల పట్ల తనకు బాధ్యత లేదని చెప్పదల్చుకున్నారా?.

ఎక్కడైనా, ఏ సీఎం అయినా రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతంపై దృష్టి పెడతారు. కానీ చంద్రబాబు దీనికి భిన్నంగా ఆలోచిస్తుంటాడు. ఆయన ఎప్పుడు ముఖ్యమంత్రయినా ప్రైవేటీకరణ ఫార్ములాతో పాలన సాగిస్తుంటాడు. ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్‌కి ఇచ్చేయడం ఎలాగా అని ఆలోచించడమే ఆయన పని. ఆయన సీఎం అయిన ప్రతిసారీ కొన్ని ప్రభుత్వరంగ సంస్థలకు మూడినట్టే. ఆయన చెప్పే మాటలకు చేసే పనులకు పొంతనే ఉండదు.

**సంపద సృష్టి. అంతా ఒట్టి..:**

సంపద సృష్టిస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, విలువైన ప్రభుత్వ భూములను సూట్‌కేస్ కంపెనీలకు కేటాయించి వారికి సంపద సృష్టించి పెడుతున్నాడు. పేదరిక నిర్మూలన చేస్తానని చెప్పే ఈ మహానుభావుడు ఏకంగా పేదలనే నిర్మూలించే ఆలోచనలతో పని చేస్తున్నాడు. రాష్ట్ర రైతాంగ సమస్యలు, విద్యార్థుల కష్టాలు, ఆస్పత్రుల్లో రోగుల అవస్థల గురించి పట్టించుకునే తీరిక లేని చంద్రబాబు.. ఇప్పుడు ఏ మాత్రం ఆచరణకు సాధ్యం కాని విజన్%-%2047 అంటూ డ్రామా చేస్తున్నారు.

అప్పుడలా..ఇప్పుడిలా:

విశాఖ సీఐఐ సమ్మిట్‌లో ప్రెస్‌మీట్‌లో స్టీల్ ప్లాంట్ గురించి సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే.. తన ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మెల్లిగా విశాఖ స్టీల్ ప్లాంట్ మీద రుద్దడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయి.

(అంటూ ఆరోజు ఆయన మాట్లాడిన మాటలతో పాటు, ఎన్నికల ముందు చేసిన వ్యాఖ్యలను కూడా మీడియాకు చూపారు).

ఎన్నికలకు ముందు ఓట్ల కోసం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుకుంటానని, అందుకోసం టీడీపీని గెలిపించాలని ప్రజలను ప్రాధేయపడిన చంద్రబాబు.. వారి ఓట్లతో అధికారంలోకి వచ్చాక విశాఖ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి భారమైపోయిందంటూ వైట్ ఎలిఫెంట్‌తో పోల్చాడు. ఓట్ల కోసం స్టీల్ ప్లాంట్ కార్మికులపై ప్రేమను ఒలకబోసిన చంద్రబాబు.. అవసరం తీరిపోయాక పని చేయకుండా పడుకుంటున్నారు, వారి వల్లే నష్టం వచ్చిందన్నట్టు మాట్లాడటం చంద్రబాబు ద్వంద్వ వైఖరికి నిదర్శనం. స్టీల్ ప్లాంట్‌కి ఎలా ఉరేస్తున్నాడని చెప్పడానికి ఈ వీడియో కన్నా వేరే నిదర్శనం అవసరం లేదు.

**వైయస్ జగన్‌గారి కృషితోనే ప్రైవేటీకరణ ఆగింది:**

వైయస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా నాటి సీఎం వైయస్ జగన్ అడ్డుకున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే నిర్ణయానికి వ్యతిరేకమని నేరుగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు కాబట్టే ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం ముందడుగు వేయలేకపోయింది. సంస్థ పునరుద్ధరణకు తగిన ప్రత్యామ్నాయ మార్గాలన్నింటినీ ఆరోజు ఆయన తన లేఖలో కూలంకషంగా వివరించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడుకునేందుకు కేంద్రం తీసుకునే ఏ నిర్ణయాన్నైనా స్వాగతిస్తామని జగన్‌గారు చెప్పారు.

కేవలం లేఖతో సరిపెట్టకుండా, విశాఖలో జరిగిన బహిరంగసభలో కూడా ప్రధాని నరేంద్రమోదీకి అదే విషయాన్ని స్వయంగా విన్నవించారు. రాష్ట్ర ప్రయోజనాలు తమకు ముఖ్యమని ఆ వేదికపై ప్రధానిగారికి స్పష్టం చేశారు.

**కూటమి ప్రభుత్వం వచ్చాక.. మళ్లీ మొదలు:**

రాష్ట్రంలో గత ఏడాది టీడీపీ కూటమి ప్రభుత్వం రావడంతో, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. ఆ ప్రక్రియలో భాగంగా, సంస్థను ముక్కలు చేస్తున్నారు. ఇప్పటికే 32 విభాగాలను ప్రైవేటుపరం చేశారు. సంస్థలో కొత్త ఉద్యోగాల భర్తీ లేదు. సంస్థకు భూములిచ్చిన 8 వేల కుటుంబాలు 40 ఏళ్లయినా ఇప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి. ప్లాంట్ కార్మికులకు యాజమాన్యం జీతాలు కూడా బకాయిలు పెట్టింది. కూటమి ప్రభుత్వం వైఖరితో 20 వేల మంది శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలు ప్రత్యక్షంగా నష్టపోతున్నాయి. పరోక్షంగా లక్షలాది మందిపై ఈ ప్రభావం కనిపిస్తోంది.

అందుకే ఇకనైనా కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా అడ్డుకోవాలని మాజీ మంత్రి విడదల రజిని డిమాండ్ చేశారు. ఆ దిశలో తాము చిత్తశుద్ధితో కృషి చేస్తామని, సంస్థ కార్మికులతో కలిసి పోరాడతామని ఆమె వివరించారు.

# ఎట్టకేలకు ప్రభుత్వ భూమి రక్షణలో భాగంగా హద్దులు గుర్తింపు.





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సి కే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ సర్వే నెంబర్ 199 జమ్మిగడ్డ ప్రాంత స్టేడియం ల్యాండ్ విషయంలో భాగంగా ప్రస్తుతం ఖాళీగా మిగిలి ఉన్న 09 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమికి రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మాణాని కోసం జమ్మిగడ్డ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ, కన్వీనర్, తాడూరి గగన్ కుమార్ అభ్యర్థన మేరకు ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ భూములు/ఆస్తులు కాపాడటమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన హైడ్రా సహకారం తో... కాప్రా సర్కిల్ మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగం ఏ సి పి -కృష్ణమోహన్, ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ నాగేందర్, డి ఈ బాలకృష్ణ, ఏఈ అభిషేక్, కాప్రా మండల్ రెవెన్యూ సర్వేయర్-మహేందర్ మరియు సిబ్బంది, ఈ రోజు జాయింట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా స్టేడియం కోసం కేటాయించిన సర్వే నెంబర్ 199 సంబంధించిన ప్రభుత్వ స్థలం చుట్టూ సర్వే చేసి హద్దులు నిర్ణయించారు తదుపరి ప్రభుత్వ భూమి రక్షణలో భాగంగా రెండు-మూడు రోజుల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి పనులు కూడా మొదలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు.ఇట్టి ప్రభుత్వ భూమి దాదాపు వందల కోట్లు విలువైనది గతంలో స్టేడియం కోసం 12 ఎకరాలు ప్రభుత్వం కేటాయించినప్పటికీ కాలక్రమంలో ప్రస్తుతానికి 9 ఎకరాలు 22 గుంటలుగా మిగిలి ఉన్నది ఇట్టి భూమిని అలాగే ఇందులో అంతర్భాగమైన స్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని తాడూరి గగన్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న పోరాట ఫలితమే నేడు ప్రజా ప్రభుత్వంలోని అధికారులు స్పందిస్తూ ఇట్టి భూమిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నారు ఎట్టకేలకు ఇట్టి సర్వేనెంబర్ 199 మిగిలి ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా రక్షింపబడుతున్నందుకు ఎంతో సంతోషమని స్థానిక ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇట్టి భూమిని భవిష్యత్తులో ప్రజా అవసరార్థం ఉపయోగించాలని సూచిస్తూ, స్మశానవాటిక స్థలం చుట్టూ కూడా కాంపౌండ్ వాల్ నిర్మాణం, స్మశానవాటికలో మౌలిక సదుపాయాలు అనగా లైట్స్, స్నానపు గదులు, టాయిలెట్స్, బట్టలు మార్చుకునేందుకు సౌకర్య గదులు మరియు బర్నింగ్ ప్లాట్ఫారం, ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు తరపున తాడూరి గగన్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ం

# ఘనంగా బీజేఆర్ కాలనీ శ్రీ శివాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవ వేడుకలు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సి కే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీ శివాంజనేయ స్వామి వారి ఆలయంలో 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవాలకు ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనిరెడ్డి, రజినీకాంత్ రెడ్డి, కేశెట్టి ప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం,పూజా కార్యక్రమాలు, అర్చనలు, సాయంత్రం దీపారాధన నిర్వహించారు.అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థాపకుడు పొన్నాల ఉపేందర్ రావు, అర్చకులు రమేష్ చారి, ఆర్గనైజర్ రంజిత్, సలహాదారులు పాకాల రాజన్న, వెంకటేష్ చారి, లక్ష్మీ నారాయణ, నారాయణచారి, పొన్నాల మహేందర్, మట్ట గిరి, సాకేత్, పుష్పేందర్, అఖిల్ చారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి బలం... బలగం సోషల్ మీడియానేనా... మెయిన్ స్ట్రీమ్ కు పక్కన పడేశారా...

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ రాకముందు నుంచే గులాబీ పార్టీ విస్తృతంగా ప్రచారం మొదలు పెట్టింది. ఓటర్ల జాబితా నుంచి మొదలు పెడితే ప్రజల సమస్యల వరకు అన్నింటినీ వ్యూహంతో వెలుగులోకి తెచ్చింది. ఆటో కార్మికుల సమస్యల నుంచి మొదలు పెడితే ఆరు గ్యారెంటీ ల వరకు ప్రతి సమస్యను గులాబీ పార్టీ ప్రధానంగా ప్రస్తావించింది. వాస్తవానికి గులాబీ పార్టీ దూకుడు ముందు కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని అందరూ అనుకున్నారు. పైగా కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో ముందుండి నడిచారు. అధికార పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.వాస్తవానికి గులాబీ పార్టీ దూకుడు చూస్తే చాలామంది జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగే పోయింది ఉప ఎన్నికల్లో గెలుస్తుందని అందరూ అనుకున్నారు. కొన్ని సర్వే సంస్థలు కూడా ప్రారంభంలో ఇదే విషయాన్ని ప్రకటించాయి.. కానీ ఆ తర్వాత ఒక్కసారిగా తీన్ మారిపోయింది.. మొదటినుంచి కూడా ముందు వరుసలో ఉన్న గులాబీ పార్టీ అనూహ్యంగా వెనక్కి వెళ్ళిపోయింది.. దీంతో ఊహించని విధంగా అధికార పార్టీ రేసులోకి వచ్చింది. ప్రతిపక్ష గులాబీ పార్టీని డిఫెన్స్ లో పడేసి .. తిరుగులేని స్థాయిలో విజయాన్ని అందుకుంది. వాస్తవానికి గులాబీ పార్టీ ఇలా కావడానికి ప్రధాన కారణం సోషల్ మీడియానే.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత గులాబీ పార్టీ కొన్ని పెయిడ్ సోషల్ మీడియా గ్రూపులను హైర్ చేసుకుంది. అందులో పని చేసేవారు పక్కా గులాబీ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరించడం మొదలుపెట్టారు.. కాంగ్రెస్ పార్టీ మీద లేనిపోని విమర్శలు చేయడం ప్రారంభించారు. ఇవి కాస్త వ్యక్తిగతంగా ఉండడంతో జనాల్లో ఆలోచన మొదలైంది. ఇదే సమయంలో గులాబీ పార్టీ ప్రధాన మీడియాను దూరం పెట్టింది. వెబ్ సైట్ లను పట్టించుకోకుండా యూట్యూబ్ ఛానల్స్ ను నమ్ముకుంది. పోనీ అందులోనైనా వాస్తవాలు ప్రజలకు తెలిశాయా అంటే లేదు అని చెప్పాలి.. వాస్తవానికి ఈ సోషల్ మీడియాలో జరిగిన విష ప్రచారం వల్లే ప్రజలు ఆలోచించారు.. పైగా రెండు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో జూబ్లీహిల్స్ మొత్తం నాశనమైనట్టు.. గులాబీ పార్టీ




ప్రచారం చేసుకుంది. హైడ్రా మీద.. ఇతర గవర్నమెంట్ స్కీమ్స్ మీద అడ్డగోలుగా నెగిటివ్ ప్రచారం చేసింది. ఇవన్నీ కూడా జనాలను ఆలోచింపజేశాయి.గులాబీ పార్టీ సోషల్ మీడియా గ్రూపులు పిచ్చిపిచ్చిగా కథనాలను.. ఇతర వ్యవహారాలను ప్రసారం చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. కేవలం సోషల్ మీడియాను మాత్రమే నమ్ముకోవడం వల్ల జూబ్లీహిల్స్ లో గెలవాల్సిన చోట.. గులాబీ పార్టీ పుట్టి మునిగింది.. వాస్తవానికి ప్రధాన మీడియాను ప్రజలు నమ్ముతుంటారు.. సోషల్ మీడియా ద్వారా కృత్రిమమైన హైప్ వస్తుంది. అది ప్రజలను ఓటు వేసేలా చేయదు. కానీ ఈ విషయం

గులాబీ పార్టీకి ముఖ్యంగా కేటీఆర్ కు అర్థం కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన మీడియాను నమ్ముకుంది. వివిధ వెబ్సైట్ ల ద్వారా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో తమ గెలిస్తే ఏం చేస్తామో చెప్పగలిగింది. తద్వారా కాంగ్రెస్ పరిస్థితి మారిపోయింది. చివరికి ఊహించని విజయం దక్కి.. భారీ మెజారిటీ లభించింది

# శీతాకాలంలో రహదారులపై తీవ్రమైన పొగ మంచు వలన కనుమరుగవుతున్న రహదారులు

**హైదరాబాద్** శీతాకాలం ప్రారంభంతో ములుగు జిల్లాలో రాత్రి, తెల్లవారుజామున తీవ్రమైన పొగ మంచు ఏర్పడుతోంది. దీనివల్ల రహదారులపై దర్శనమార్గం 10-%20 మీటర్లకే పరిమితమవుతూ,వాహనాలు ఒకదానికొకటి చూడకముందే ఢీకొనే సంఘటనలు పెరుగుతున్నాయి. దీనికి తోడు డ్రైవర్లు నిద్రలేమితో వాహనాలు నడపడం, అలాగే కొంతమంది తమ వాహనాలను ప్రధాన రహదారులపై ఎలాంటి లైట్లు లేదా రిఫ్లెక్టివ్ గుర్తులు లేకుండా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవలి ఘటనలను పరిశీలించినప్పుడు ఇవే ప్రధాన కారణాలుగా బయటపడ్డాయని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు శీతాకాలంలో ప్రజలు పాటించాల్సిన విస్తృత సూచనలు వెల్లడించారు: పొగ మంచుతో కూడిన వాతావరణంలో డ్రైవర్లు పాటించవలసిన జాగ్రత్తలు

1. అవసరం లేని ప్రయాణాలు మానుకోండి: పొగ మంచు అత్యధికంగా ఉన్న సమయాల్లో (ఉ. 4 గంటల నుండి 8 గంటల వరకు, రా. 10 గంటల తరువాత) ప్రయాణాలను వీలైనంత వరకు తగ్గించాలి.
2. హెడ్‌లైట్లు తప్పనిసరిగా లో బీమ్‌లో ఉంచాలి: హై బీమ్ పొగ మంచులో ప్రతిబింబించి మరోవైపు మనముందున్న రహదారిని కనబడకుండా చేస్తుంది.
3. ఫాగ్ లైట్లు ఉంటే వాటిని ఉపయోగించాలి: ఇవి రహదారికి తక్కువ ఎత్తులో వెలుగునిస్తూ ముందున్న భాగాన్ని స్పష్టంగా కనిపించేలా చేస్తాయి.
4. సేఫ్టీ డిస్టెన్స్ పాటించాలి: ముందున్న వాహనం నుండి సాధారణ కంటే మూడు రెట్లు ఎక్కువ దూరం పాటించాలి.
5. ఆకస్మిక బ్రేకులు వేయకుండా ఉండాలి. బదులుగా నెమ్మదిగా, తక్కువ వేగంతో డ్రైవింగ్ చేయాలి.
6. స్టే ఇన్ లైన్ డ్రైవింగ్: రోడ్ మార్కింగ్ లైన్స్ కనబడకపోయినా రహదారి అంచులను అనుసరిస్తూ డ్రైవింగ్ చేయాలి.
7. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలి: ప్రయాణ సమయంలో నిరంతరం హాజర్డ్ లైట్లు ఆన్ చేయడం ఇతర డ్రైవర్లను గందరగోళానికి గురిచేస్తుంది.

**నిద్రలేమి ప్రమాదకరం**

1. నిద్రపోకుండా వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మద్యం సేవించి డ్రైవింగ్ చేసినంత ప్రమాదకరం.
2. రాత్రిపూట దీర్ఘదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు ప్రతి 2 గంటలకు 10 నిమిషాలు తప్పనిసరిగా విరామం తీసుకోవాలి.
3. తీవ్రమైన అలసట, కళ్లెదురుగా మసకగా కనిపించడం, తరచుగా ఆవులింతలు %-% ఇవి నిద్రలేమికి సంకేతాలు. ఈ పరిస్థితుల్లో వెంటనే వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకోవాలి.



**రహదారులపై వాహనాలు నిలిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు**

1. ప్రధాన రహదారుల మధ్యలో వాహనాలు పార్క్ చేయరాదు.
2. అత్యవసరమైనప్పుడు రహదారి అంచున పార్క్ చేసి, హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలి
వాహనం వెనుక భాగంలో ప్రతిబింబించే ట్రైయాంగిల్ ను కనీసం 20%-%30 మీటర్ల దూరంలో ఉంచాలి
3. రాత్రిపూట లేదా పొగ మంచు కురిసే సమయంలో రిఫ్లెక్టివ్ టేపులు, స్టికర్లు ఉన్న వాహనాలు ప్రమాదాన్ని తీవ్రంగా తగ్గిస్తాయి.

**పాదచారులు, బైక్ రైడర్లకు సూచనలు**

1. రాత్రి సమయంలో నల్లటి బట్టలు ధరించడం మానుకోండి. వేరే వాహనాలకు కనిపించడంలో ఇబ్బంది కలుగుతుంది.
2. బైక్‌లపై రిఫ్లెక్టివ్ జాకెట్లు, హెల్మెట్ పై రిఫ్లెక్టివ్ స్టికర్లు తప్పనిసరిగా ఉపయోగించాలి.
3. రహదారిని దాటేటప్పుడు రెండు వైపులా జాగ్రత్తగా పరిశీలించి దాటండి, ఆకస్మికంగా రోడ్డుపైకి రావద్దు.

**జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలు**

జిల్లాలోని ప్రధాన రహదారులపై రాత్రి ప్రత్యేక నైట్ పెట్రోలింగ్ బృందాలను నియమిస్తున్నారు.
పొగ మంచు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపడుతున్నారు.
ప్రమాదకర ప్రదేశాల్లో స్పీడ్ కంట్రోల్ డ్రైవ్స్, డ్రంక్ %d% డ్రైవ్, ఓవర్‌స్పీడ్ చెక్కింగ్ మరింత ముమ్మరం చేయబడుతున్నాయి.
రహదారిపై నిలిచిన, చెడిపోయిన వాహనాలను వెంటనే తొలగించే చర్యలు తీసుకోమని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు.
సమగ్ర ప్రజల బాధ్యతాయుతమైన సహకారం కీలకం
"పోలీసులు చేపడుతున్న చర్యలతో పాటు ప్రజల సహకారం అత్యంత కీలకం. ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. శీతాకాలం మొత్తం ఈ సూచనలు కచ్చితంగా పాటించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం" అని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్ గారు తెలిపారు.

# మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

**హైదరాబాద్ :**
కార్తిక మాసాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా మోపిదేవి లో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని మంగళవారం ఉదయం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆచరించారు.ఈ సందర్భంగా దేవాలయ వేదపండితులు పాలకవర్గ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు ఆచరింప చేశారు. దేవాలయంలో గల నాగేంద్ర స్వామి పుట్ట లో పాలు పోసి మంత్రి రవీంద్ర ప్రత్యేకఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర

మాట్లాడుతూ మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయం రోజు రోజుకు భక్తుల విశ్వాసాన్ని పెంపొందించుకుంటుందన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగాఅన్ని చర్యలు తీసుకుంటామన్నారు.
ప్రతి మంగళవారం శుక్రవారం తో పాటు ఆదివారం ఈ దేవాలయానికి భక్తులు పోటెత్తుతున్నారని అందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్తీకమాసంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతోసంతోషంగా ఉందన్నారు.

## పత్తి మార్కెట్ లో బీఆర్ఎస్ నేతల అందోళన

వ్యవసాయ పత్తి మార్కెట్ లో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. పత్తి రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వివక్షతను నిరసిస్తూ ఆందోళన చేసారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్నసమస్యల పై ఆందోళన కార్యక్రమలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీతాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారా అన్ని రైతులను బీఆర్ఎస్ నేతలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతం పేరుతో సరైన ధర ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నాయకుల దృష్టి కీ పత్తి రైతులుతెచ్చారు. మార్కెట్లో సరైన ధర రాక నిలువు దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కిసాన్ యాప్ రైతులకు అవగాహన లేదని.. రైతులకు అవగాహన కల్పించారా లేదా అనిమార్కెటింగ్ శాఖ అధికారులను బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు,. రైతులు పండించిన పత్తికీ తేమ శాతంతో సంబంధం లేకుండా తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు.

## మెట్ పల్లిలో కేటీఆర్ కు ఘనస్వాగతం



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం సిరిసిల్ల నుంచి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు బయలుదేరారు. అయన పార్టీ శ్రేణులు మెట్ పల్లిలో ఘనస్వాగతం పలికారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పూలమొక్క ఇచ్చి స్వాగతం పలికారు. కేటీఆర్ వెంట ఆదిలాబాద్ కు బిఆర్ఎస్ నాయకులు బయలుదేరారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఆరుగురికి తీవ్ర గాయాలు ఇల్లు దగ్ధం

గ్యాస్ సిలిండర్ పేలి కుటుంబ సభ్యుల ఆరుగురికి తీవ్ర గాయాలై ఇల్లు దగ్ధమైన సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్ గ్యాస్ ముట్టించగా లీకై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలింది. ఇంట్లో ఉన్న భాస్కర్ తో సహా తండ్రి అయ్యల్లం, భార్య కావ్య ముగ్గురు పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మంటలు చెలరేగుతూ ఇల్లు దగ్ధమైంది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## ఏనుమాముల మార్కెట్ ను పరిశీలించిన హరీష్ రావు

మాజీ మంత్రి హరీష్ రావు మంగళవారం నాడు ఎనుమాముల వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించి పత్తిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ అడ్డగోలు నిబంధనలు, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.

## తాడు బందు హనుమాన్ దేవాలయంలో ఘనంగా అన్న కూట మహోత్సవం, దివ్య జ్యోతి సందర్శనం

స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్సికింద్రాబాద్ తాడు బందు హనుమాన్ దేవాలయంలో అన్న కూట మహోత్సవం,దివ్య జ్యోతి సందర్శన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు పాల్గొని స్వామి వారినిదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వచనంఅందించారు.

# 2025 లో డార్లింగ్ అలా సరిపెట్టాడు!



మూడేళ్లగా డార్లింగ్ ప్రభాస్ నుంచి క్రమం తప్పకుండా హీరోగా సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. 2022 లో -రాధేశ్యామ్ - 2023 లో -ఆదిపురుష్ -%సలార్ సీజ్ ఫైర్ - లాంటి చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించారు. గత ఏడాది - కల్కి 2898 - తో ప్రేక్షకుల్ని ఏకంగా ఓ కొత్త లోకంలోకే తీసుకెళ్లారు. మరి 2025 సంగతేంటి? మరికొన్ని రోజుల్లో కొత్త ఏడాదికిలోకి అడుగు పెట్టబోతున్నాం? అలాంటి సమయంలో 2025 లో ఎలాంటి చిత్రాలతో డార్లింగ్ అలరించారు? ౦అంటే పెద్దగా హడావుడి లేకుండా సైలెంట్ గానే 2025ని ముగిస్తున్నట్లు కనిపిస్తోంది.

**మూడు సినిమాలతో అలా:**

ఈ ఏడాది ప్రభాస్ గెస్ట్ పాత్రలకే పరిమితమయ్యారు. మంచు విష్ణు హీరోగా నటించిన %-%కన్నప్ప%-% లో ప్రభాస్ రుద్ర పాత్రలో కనిపించారు. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. కామియో పరంగా ప్రభాస్ కి ఈ సినిమా కలిసి రాలేదు. ఇటీవలే రిలీజ్ అయిన %-%మిరాయ్%-% లో మాత్రం వాయిస్ ఓవర్ ఇచ్చారు. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రభాస్ వాయిస్ ఓవర్ కూడా సినిమాకు కలిసొచ్చింది. తాజాగా %-%బాహుబలి ది ఎపిక్%-% తోనూ డార్లింగ్ థియేటర్లోకి వచ్చాడు.

**రిలీజ్ అవ్వాల్సిన సినిమా వాయిదా:**

బాహుబలి - రెండు భాగాలను కలిపి ఒకే భాగంగా ఈ చిత్రం రిలీజ్ అవ్వడంతో డార్లింగ్ అభిమానులకు కొంతవరకు ఉపశమనం దొరికింది. సోలో రిలీజ్ లు లేని సమయంలో %-%బాహుబలి%-% రిలీజ్ అన్నది అభిమానులకు కాస్త దగ్గర చేసింది. అంతకు మించి 2025 లో డార్లింగ్ అభిమానులకు కొత్త సినిమా ట్రీట్ ఇచ్చిందంటూ ఏదీ లేదు. - ది రాజాసాబ్ - మాత్రం ఇదే దాది రిలీజ్ చేయాలని చాలా ప్రయత్నాలు చేసారు కానీ సాధ్యపడలేదు. చిత్రీకరణ పూర్తయిన పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా రిలీజ్ అవ్వలేదు. అలాగే %-%ఫౌజీ%-% కూడా భారీ సినిమా కావడంతో? రిలీజ్ ఉండదని ముందు నుంచి క్లారిటీ ఉండనే ఉంది. అయితే 2026 లో మాత్రం అన్ని లెక్కలు సరి చేస్తాడు.

**లైన్ లో భారీ ప్రాజెక్ట్ లు:**

బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ లతో అలరించడం లాంఛనమే. జనవరి లో - రాజాసాబ్ - రిలీజ్ అవుతుంది. అటుపై ఆరు నెలల గ్యాప్ లోనే - ఫౌజీ - కూడా రిలీజ్ అవుతంది. ఆగస్టు లో ఆ సినిమా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. అదే ఏడాది ఆరంభంలో భారీ అంచనాల మధ్య - స్పిరిట్ - కూడా మొదలవుతుంది. ఈ సినిమా రిలీజ్ కు మాత్రం సమయం పడుతుంది. కుదిరితే - కల్కి 2 -, - సలార్ 2 - ని కూడా ఇదే ఏడాది ప్రారంభిస్తారు. ఈ రెండు సినిమాల రిలీజ్ కు మాత్రం సమయం ఎక్కువగానే పడుతుంది.



## రుక్మిణి ఫ్యాషన్ అలలను చూడండి



## క్లాసిక్ బ్లాక్ చీరలో నువేక్ష స్టన్స్



# అండాన్ని ఫ్రీజ్ చేయాల్సిన ఆవశ్యకతపై సానియా మిర్జా

యువతులు ఇటీవలి కాలంలో అండాన్ని (ఎగ్) ఫ్రీజింగ్ చేయడం గురించి ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. దీనికి ప్రేరణనిచ్చింది మాత్రం సెలబ్రిటీలే. ఉపాసన కామినేని, ప్రియాంక చోప్రా సహా చాలా మంది అగ్ర కథానాయికలు అండాన్ని దాచి ఉంచాలనే భవిష్యత్ ఆలోచనకు మద్దతు పలికారు. ఒక వయసు దాటాక పిల్లలు పుట్టడం కష్టం గనుక, యుక్తవయసు అమ్మాయి అండాన్ని ఫ్రీజ్ చేసి ఉంచడం ఎంతో శ్రేయస్కరం. తాజా పాడ్ కాస్ట్ లో మాజీ టెన్నిస్ ఛాంపియన్ సానియా మీర్జా కూడా తాను అండాన్ని ఫ్రీజ్ చేయించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. తన కుమారుడు ఇజాన్ పుట్టిన తర్వాత తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, ఇది భవిష్యత్తు కోసం ఒక ఆచరణాత్మక అడుగు అని అన్నారు. మొదటిసారి సహజంగా గర్భం దాల్చినా కానీ, ఆ వెంటనే తన అండాలను నిల్వ చేయాలని నిర్ణయించుకున్నానని సానియా తెలిపారు. తన స్నేహితురాలు ఫరా ఖాన్‌ను సంప్రదించి దీనిపై అభిప్రాయం కోరానని మీర్జా తెలిపారు. ఒక నిపుణుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని ఫరా సూచించినట్టు సానియా వెల్లడించారు. గడువు ముగిసాక కూడా కుటుంబాన్ని విస్తరించాలని నిర్ణయించుకుంటే, ఎగ్ ఫ్రీజింగ్ మంచి ఆలోచన అని సానియా అన్నారు. తాను అండాన్ని ఫ్రీజ్ చేసే ప్రక్రియ చేయించుకున్నట్టు కొందరికి తెలుసునని కూడా సానియా అన్నారు. వృత్తిపరమైన, ఆరోగ్య సంబంధిత లేదా వ్యక్తిగత కారణాల వల్ల ఇప్పుడు చాలా మంది మహిళలు రెండవ గర్భధారణను ఆలస్యం చేయాలని భావిస్తున్నారు. ఇది పునరుత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. అండాశయంలో గుడ్ల సంఖ్య, గుడ్ల నాణ్యత సాధారణంగా కాలక్రమేణా తగ్గుతాయి.. ముప్పైల ప్రారంభంలో లేదా మొదటి డెలివరీ తర్వాత వెంటనే గుడ్లను ఫ్రీజ్ చేయడం వల్ల భవిష్యత్తులో గర్భం దాల్చే అవకాశం లభిస్తుంది. అండాశయ నిల్వలు తగ్గే ముందు మహిళలు ఆరోగ్యకరమైన గుడ్లను సంరక్షించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. 28 - 35 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు ఈ ప్రక్రియను పరిగణించాలని వైద్యులు సాధారణంగా సిఫార్సు చేస్తున్నారు. ఇటీవలి పాడ్ కాస్ట్ లో సానియా తన మాజీ భర్త నుంచి విడిపోవడం గురించి మాట్లాడారు. విడాకుల ప్రకటన సమయంలో ప్యానిక్ అయినట్టు సానియా వెల్లడించారు.